పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బీఆర్ఎస్ డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, మార్చి 9: బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ బూత్ స్థాయి కమిటీ సమావేశం ఆదివారం రాంనగర్లో పార్టీ డివిజన్ అధ్యక్షుడు టీ. శంకర్ ముదిరాజ్అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని పలువురు మహిళా నాయకులను కార్యకర్తలను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పరిశీలకు కొండపల్లి మాధవ్. డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి, నాయకులు వి.ఇంద్రసేనరెడ్డి. ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, కళ్యాణ్‌నాయక్, గోక నవీన్, ఆర్.జైదేవ్, టీవీ రాజు, సాబీర్, సత్యనారాయణ, పి.విజయకృష్ణ, సందీప్, గండు వెంకటేష్, సునీల్, రాజేష్, అమర్, శ్రీకాంత్, వై.వెంకటేష్ గుప్త, కల్పన సాలమ్మ, తులసి, మంజుల, మేరీ, లక్ష్మి, అనురాధ, శ్రీలత లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

సంగీతకు అవార్డు

ఫ్యామిలీ కౌన్సిలర్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న సంగీత

సికింద్రాబాద్, మార్చి 9: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సంబురాలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన వీర నారీమణి అవార్డులలో ఉచిత న్యాయ సలహాలు అందజేస్తున్న లాయర్ సంగీతకు ప్రియాచౌదరి ఫ్యామిలీ కోచ్, ఫ్యామిలీ కన్సల్టెంట్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. సంగీత మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రతిరంగంలో మహిళలు విజయాఢంకా మోగిస్తున్నారని సందర్భంగా గుర్తు చేశారు.

43 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉన్నత చదువులు చదివి వేర్వేరు ప్రదేశాల్లో స్థిరపడిన స్నేహితులు 43 ఏళ్ల తర్వాత కలుసుకున్న అరుదైన ఘటన తార్నాకలో చోటుచేసుకుంది. మహబూబ్నగర్లో 1982లో బీఈడీ చదివిన మిత్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం తార్నాకలో నిర్వహించారు. వారు తమ పాత స్మృతులను నెమరు వేసుకున్నారు. అప్పటి మధుర క్షణాలను గుర్తుచేసుకొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ లక్కరాజు నిర్మల, సురభి భూపతిరావు, బెజ్జూరపు వేణుగోపాల్, పద్మావతి, రాజేంద్రప్రసాద్, షేక్ మీరా, కిష్టాచారి, శ్రీనివాసులు, కుమారస్వామి, రాంప్రసాద్, పుల్లయ్య, సింహయ్య, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి సహకరిస్తా

ఎన్.శేషుకుమారితో కలిసి ఎమ్మెల్యేను కలిసిన ఎస్వీ మాణిక్ ఆర్కేడ్ కమిటీ సభ్యులు

అమీర్పేట్ మార్చి 9: బల్కంపేటలోని ఎస్వీ మాణిక్ ఆర్కేడ్ నివాసితుల సంఘం ప్రతినిధులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించిన మాజీ కార్పొరేటర్ విషయాన్ని ఎస్ వి మాణిక్ ఆర్కేడ్ నివాసితుల సంఘం ప్రతినిధులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిశారు. ఈ మేరకు మాజీ కార్పొరేటర్, ఎస్వీ మాణిక్ ఆర్కేడ్ నివాసితుల సంఘం అధ్యక్షుడు ఆకుల రామచందర్, సందీప్ విజయ్, వెంకట్‌తో కలిసి మంచినీటి సమస్యను ఎమ్మెల్యే తలసానికి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆదేశించారు.

పెళ్లి వేడుకలో పాల్గొన్న మెట్టుగూడ కార్పొరేటర్

ఉప్పల్‌లో ఆదివారం జరిగిన సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, తదితరులు.

– అడ్డగుట్ట, మార్చి 9.

మహిళా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

విజేత జట్టు సభ్యులతో మల్లారెడ్డి దవాఖాన ప్రతినిధి ప్రీతి రెడ్డి,తదితరులు

బొల్లారం, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం డాక్టర్ నారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖాన మైదానంలో వర్కింగ్ మహిళా డాక్టర్స్, పోలీసులకు, మహిళ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి నాలుగు మహిళ క్రికెట్ జట్లు రాగా, రూబీ రెబెల్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్‌గా శక్తి వారియర్స్ జట్టు నిలిచింది. వీరికి మల్లారెడ్డి హాస్పిటల్ ప్రతినిధి ప్రీతిరెడ్డి, కార్పొరేటర్ దీపిక బహుమతులు అందజేశారు. నారీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కీర్తన మాట్లాడుతూ వైద్యరంగంలో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఇండియా బుక్ రికార్డు నుంచి, మహిళా దినోత్సవం సందర్భంగా తనకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, లాయర్లు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

బేగంపేట్, మార్చి 9: కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేటలోని బుద్దా నగర్ కాలనీకి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బాజీబాబా, కాలనీవాసులతో ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాజీ బాబాకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా త్వరలోనే బుద్దానగర్‌లో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కాలనీవాసులు వినోద్, శ్రీను, భిక్షపతి, జహంగీర్, సుమన్, రాము, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసానితో కాలనీ ప్రజలు

ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

ముషీరాబాద్, మార్చి 9: అడిక్మెట్ లో బొడ్రాయి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అడిక్మెట్ ప్రధానమార్గంలో ఉన్న బొడ్రాయికి స్థానిక ప్రజలు సంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, గురుదీప్, శివానంద్, బీజేపీ నాయకుడు సాయికృష్ణయాదవ్, రొయ్యూరు శేషసాయి, కాంగ్రెస్ నాయకులు తిరుమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన నివేదిత

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీఆర్ఎస్ నేత నివేదిత, నాయకులు

మారేడ్‌పల్లి, మార్చి 9: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో ఆదివారం కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జి.నివేదిత, బీఆర్ఎస్ నాయకులు గజ్జెల గోపాల్, కేబీ శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ రాజకీయాల పై ఎమ్మెల్సీతో చర్చించారు.

వీధి వ్యాపారులకు అండగా ఉంటా

ఎమ్మెల్యే తలసానిని కలిసిన మహిళలు, నాయకులు

బన్సీలాల్‌పేట్, మార్చి 9: వీధి వ్యాపారులకు అండగా ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం పద్మారావునగర్, బోయిగూడ ప్రాంతాల్లో చిరు మహిళా వ్యాపారులు ఎమ్మెల్యే తలసానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్.వెంకటేశన్ రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గజ్జెల శ్రీను, యూత్ సెల్ అధ్యక్షుడు కొత్తూరు వెంకటేష్ పాల్గొన్నారు.

మధుకవనం పుస్తక ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కాశీం, పలువురు

ముషీరాబాద్, మార్చి 9: ప్రముఖ రచయిత్రి మృదుల రచించిన మధుకవనం పుస్తకావిష్కరణ సభ ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కాశీం పాల్గొని మధుకవనం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మధుకవనం కవితా సంపుటిలో సున్నితత్వం, మానవత్వం పరిమళించే కవితలు ఉన్నాయని అన్నారు. గొప్ప బావ భవ్యక్తీకరణ ఉందని తెలిపారు. మహమ్మద్ సలీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కోయి వెంకటేశ్వరరావు, త్రిపురం భాస్కర్‌రెడ్డి, జయప్రకాష్, కృష్ణమూర్తి, అసిరెడ్డి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సరైన జీవన విధానంతో వ్యాధులు దూరం

అమీర్పేట్, మార్చి 9: సరైన జీవన విధానంతో ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవాలని ప్రముఖ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ జీవీ చాణక్య అన్నారు. వయోభారం పెరుగుతున్న పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆదివారం ఎస్సార్‌నగర్ వయోదిక మండలి కార్యాలయంలో కేపీహెచ్‌బీ జన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వయోధికులకు ఉచిత వైద్య శిబిరం జరిగింది. గ్లూకోజ్ ఫాస్టింగ్, పీపీ, బీపీ లతోపాటు మహిళా సంబంధ సమస్యలకు కూడా ఇక్కడ ఉచిత వైద్య పరీక్షలు జరిగాయి. మిత ఆహారం, నడకతో పాటు మానసిక ప్రశాంతత కోసం మెడిటేషన్ వంటివి చేయడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సుధీర్‌బాబు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారి శ్రీనివాస్ రాజుతోపాటు ఎస్సార్‌నగర్ వయోధికుల మండలి ప్రధాన కార్యదర్శి కృష్ణదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న పలువురు

గంగపుత్ర సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

సికింద్రాబాద్, మార్చి 9: గంగపుత్రులంతా కలిసికట్టుగా ఉంటూ రాజకీయపరంగా ఎదగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం వారాసిగూడ గంగపుత్ర సంక్షేమ సంఘం 29వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు చల్లూరి సంజీవ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. జెడ్ఎంఏసీ ఫంక్షన్‌హాల్ జరిగింది. 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సభ్యులకు సన్మానం చేశారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ పాసైన మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దేశబోయిన రఘు, కర్మకొండ సత్యనారాయణ, కట్కూరి రమేష్, చంద్రగిరి ఎల్లయ్య, పూస బాలయ్య, పాక మూర్తి, కంటే హరినాథ్‌బాబు, పూస రాజ్‌కుమార్, ముద్రగడ శివకుమార్, జీజల ప్రభాకర్, నాగుల రాజ్‌కుమార్, పూస ఈశ్వర్, కంటే సంపత్, రఘు, కూర శంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు చల్లూరి సంజీవ్‌కుమార్

సుభాష్‌చంద్రబోస్ జీవితం విప్లవకారులకు ఆదర్శం

రాయల సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు గోవర్ధన్ తదితరులు

ముషీరాబాద్, మార్చి 9: కామ్రేడ్ రాయల సుభాష్‌చంద్ర బోస్ జీవితం విప్లవ కారులకు స్ఫూర్తి దాయకమని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్ అన్నారు. ఆదివారం సుభాష్ చంద్ర బోస్ 9 వ వర్ధంతి సందర్భంగా విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 ప్రాంతంలో కామ్రేడ్ చండ్ర పుల్లారెడ్డితో కలిసి అడవుల్లోని ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడారని గుర్తు చేశారు. భూస్వాముల, ఫారెస్ట్ అధికారుల దాడుల నుంచి గిరిజన ప్రజానీకాన్ని కాపాడుతూ దున్నేవానికే భూమి నినాదంగా భూపోరాటాలను చేశారన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే దేశ ప్రజలకు భూమి, భుక్తి, అన్ని రకాల దోపిడీ పీడనల నుంచి విముక్తి లభిస్తున్నదనే ఆశయంతో పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జాతీయ నాయకులు ఝాన్సీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, అనురాధ, శివబాబు, పీడీఎస్‌యూ జాతీయ నాయకులు మహేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు ట్రాఫిక్ డీసీపీకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు

డీసీపీతో కాలనీ ప్రతినిధులు, తదితరులు

బేగంపేట్ మార్చి9: బేగంపేట ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్‌గా నూతనంగా నియమితులైన వేణుగోపాల్‌రెడ్డిని బేగంపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మయూరి మార్గ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులైన పేపర్ శ్రీను నరేష్ తదితరులు డీసీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో పోలీసు అధికారిని శాలువా కప్పి సత్కరించారు.

తార్నాకలో సాహిత్య సంబురాలు

విజేతలతో నిర్వాహకులు, అతిథులు

సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): తార్నాక సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా తార్నాక ప్రాంతీయ సాహిత్య సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మణిపూర్ వర్సిటీ చాన్సలర్ టి.తిరుపతిరావు హాజరై మాట్లాడారు. అనంతరం మహిళలకు శాస్త్రీయ వంటల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

'స్వచ్ఛ సనత్‌నగర్' కోసం సంకేత్ శ్రమదానం

అమీర్పేట్ మార్చి 9: సనత్‌నగర్ స్వచ్ఛతే లక్ష్యంతో సంకేత్ ఆర్గనైజేషన్ వలంటీర్లు శ్రమదానం చేస్తున్నారని సంస్థ అధ్యక్షుడు మురళి ఫణి అన్నారు. నాలుగు ఆదివారాల్లో భాగంగా ఎస్ఆర్టీ పార్కుల్లో పేరుకుపోయిన గార్బేజీని ఆదివారం పార్క్19లో గార్బేజీ తొలగించారు. గ్రేటర్ పరిధిలో ఎక్కడా లేనన్ని పార్కులు సనత్‌నగర్‌లో ఉన్నాయని, అయితే ఇక్కడి కొన్ని పార్కులు పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. 19, 20 పార్కుల్లో పేరుకుపోయిన గార్బేజీని తొలగించారు. వేసవి ఎండలు మరింత పెరుగుతున్న క్రమంలో పార్కులను ప్రజల వినియోగంలోకి తీసుకువచ్చేందుకు గార్బేజీ తొలగింపు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

కుటుంబం నుంచే లింగ వివక్షత

సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

చిక్కడపల్లి, మార్చి 9: భారతీయ సమాజంలో లింగవివక్షత కుటుంబం నుంచే అనాదిగా వస్తుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఛేంజింగ్‌లీగల్ ల్యాండ్ స్కేప్ అండ్ రైట్స్ ఆఫ్ ఉమెన్' అంశంపై సెమినార్ నిర్వహించారు. ఐలు మహిళా కన్వీనర్ శైలజ అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ తాతల కాలం నుంచి ఆచారాలు, సంప్రదాయాలంటూ చిన్నపిల్లల మెదళ్లలో రంగరించి పోస్తున్నారు. పెంపకం మొదలు చదువు, ఆర్థిక సేచ్ఛ వరకు అన్నింటా తల్లిదండ్రులు మగ పిల్లలను ఓ రకంగా, ఆడపిల్లలను మరో రకంగా చూస్తున్నారని అన్నారు. ఇది సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. ఫలితంగా మహిళలపై, దాడులు అఘాయిత్యాలు ఆగడం లేదన్నారు. ఈ ధోరణి పూర్తిగా మారాలని, లింగ సమానత్వం అనేది కుటుంబం నుంచే ప్రారంభం కావాలని చెప్పారు. స్త్రీలు ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా ఇంటి పనులు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత, వృత్తి, సామాజిక బాధ్యతలను. సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడంలో తీవ్ర ఒత్తిళ్లకు గురువుతున్నారని తెలిపారు. కుటుంబం నుంచి మొదలైన సమానత్వం మంచి సమాజాన్ని నిర్మించేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. 1930కి ముందు స్త్రీలకు కనీస హక్కులు లేవనీ, స్వాతంత్ర్యానంతరం ఓటు, ఆస్తి హక్కులను రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. ఐలు జాతీయ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు చంకిరాజ్ మాట్లాడుతూ మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని విమర్శించారు. ఐలూ రాష్ట్ర కార్యదర్శి కె.పార్థసారధి, మహిళా జనరల్ సెక్రటరీ వనజ, మంజుల, ఉమాదేవి అన్నపూర్ణ, భారత లక్ష్మి కుమారి పాల్గన్నారు.